క్లుప్తంగా

అమ్మ చేతి ఆహారం అమృతంతో సమానం

నడిగూడెం : అమ్మ చేతి ఆహారం అమృతంతో సమానమని ఇంపాక్ట్ ట్రైనర్ వీరవెల్లి శ్రీలత అన్నారు. శుక్రవారం మండలంలోని తెల్లబల్లి ప్రాథమిక పాఠశాలలో పేరెంటింగ్ వాల్యూ గుడ్ ఫుడ్ అనే అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. జంకు ఫుడ్ తీసుకుంటే అనారోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప, ఝాన్సీ, విద్యార్థులు పాల్గొన్నారు.

'తీజ్, సీత్లా'లను రాష్ట్ర పండుగలుగా గుర్తించాలి

మఠంపల్లి : గిరిజనులు తరతరాలుగా ఆచార సంప్రదాయాలతో జరుపుకుంటున్న తీజ్, శీత్లా భవాని పండుగలను ప్రభుత్వం రాష్ట్ర పండుగలుగా గుర్తించాలని సేవాలాల్ సేన సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు నాగేశ్వరరావు కోరారు. ఈమేరకు శుక్రవారం తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు మాళోతు బాలునాయక్, రాష్ట్ర నాయకులు భూక్యా పాండునాయక్‌తో కలిసి మఠంపల్లి తహసీల్దార్ మంగా రాథోడ్‌కు వినతిపత్రం అందజేశారు. సంఘం నాయకులు తులసీనాయక్, చాందునాయక్, పాండునాయక్, వెంకటేష్‌నాయక్, విజయాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌ఎఫ్ మండల అధ్యక్షుడిగా వీరస్వామి



చిలుకూరు : మహాజన సోషలిస్టు పార్టీ (ఎంఎస్‌ఎఫ్) చిలుకూరు మండల అధ్యక్షుడిగా మండలంలోని చెన్నారిగూడెం గ్రామానికి చెందిన మాతంగి వీరస్వామి ఎన్నికయ్యారు. బుధవారం రాత్రి చిలుకూరు మండల కేంద్రంలో జరిగిన ఎమ్ఎస్ఎఫ్ మండల సమావేశంలో తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు శుక్రవారం స్థానిక విలేకరులకు ఆయన తెలిపారు.

సాగు నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలి

మునగాల : శ్రీశైలం ప్రాజెక్ట్ నుంచి నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద కొనసాగుతూ ప్రాజెక్ట్ నిండే అవకాశం ఉన్నందున వానాకాలం సాగు సీజన్‌కు ఎడమకాలువకు పూర్తిస్థాయిలో నీటిని విడుదల చేయాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు కోరారు. శుక్రవారం ఆయన మునగాలలో విలేకరులతో మాట్లాడారు. ఎడమకాలువకు నీటి విడుదల షెడ్యూల్‌ను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని కోరారు. ఆయకట్టు పరిధిలో రైతులు వరినార్లు పోసుకుని ఇరవై రోజుల్లో నాట్లు వేసేందుకు సమాయత్తమవుతున్నారని, కావున నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయాలని ఆయన కోరారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి



మొక్క నాటుతున్న కెనరా బ్యాంకు మేనేజర్, అధికారులు

హుజూర్‌నగర్ : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని కెనరా బ్యాంకు మేనేజర్ బాలాజీ, మున్సిపాలిటీ పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్ అన్నారు. వన మహోత్సవంలో భాగంగా శుక్రవారం హుజూర్‌నగర్‌లో కెనరా బ్యాంకు ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో బ్యాంకు ఆఫీసర్ రామ్‌లాల్, క్యాషియర్ రామ్మోహన్, బ్యాంకు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

కోదాడరూరల్ : రైతులు ఫార్మర్ రిజిస్ట్రీలో వివరాలు తప్పనిసరిగా నమోదు చేయించుకొని 11 అంకెల గుర్తింపు కార్డును పొందాలని చిమిర్యాల క్లస్టర్ ఏఈఓ మహేష్ తెలిపారు. శుక్రవారం మండలంలోని కూచిపూడితండాలో రైతుల వివరాలు ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేసి మాట్లాడారు. ఫార్మర్ రిజిస్ట్రీలో నమోదు చేయించుకుంటేనే పీఎం కిసాన్, పంటల బీమా, సబ్సిడీ వంటి పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో రైతులు హాజీనాయక్, లక్యానాయక్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

గరిడేపల్లి : మండలంలోని కల్మలచెరువు గ్రామంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో నలుగురికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి శుక్రవారం అందజేశారు. కార్యక్రమంలో మీసాల యోహాన్, కృష్ణారెడ్డి, గుండ్ల సత్యనారాయణరెడ్డి, ఆదిరెడ్డి, యాదగిరిరెడ్డి, నాగేష్, రాము, కృష్ణప్రసాద్, అనిల్‌రెడ్డి, ప్రేమ్, నట్టె నర్సింహారావు, గిరి తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

పాలకవీడు : మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన బురిగొర్ల మల్లమ్మ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. మల్లమ్మది పేద కుటుంబం. వైద్యం చేయించుకునేందుకు ఆర్థిక స్థోమత లేకపోవడంతో బాధిత కుటుంబం ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీ చేసుకున్నారు. దీంతో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన రూ.2.50 లక్షల ఎల్‌ఓసీని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాళోతు మోతీలాల్ బాధిత మహిళకు శుక్రవారం అందజేశాడు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు నాగిరెడ్డి, శంకర్, శేఖర్ ఉన్నారు.

సామాజిక సేవలో తాపీ మేస్త్రీ



నడిగూడెం ఎస్సీ కాలనీలో పేద కుటుంబానికి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న శ్రీనివాస్



వీధి దీపాలు వేయిస్తున్న శ్రీనివాస్

- ఆపదలో ఉన్న వారికి అండగా నిలుస్తున్న నడిగూడెం వాసి

నడిగూడెం: అతడి వృత్తి తాపీ మేస్త్రీ అయినప్పటికీ ప్రవృత్తిగా సామాజిక సేవను ఎంచుకున్నాడు. అనేక మంది పేదలకు, విద్యార్థులకు గత పదేళ్లుగా ఆర్థికంగా అండగా నిలవడంతో పాటు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నాడు నడిగూడెం మండల కేంద్రానికి చెందిన వల్లెపు శ్రీనివాస్. వల్లెపు శ్రీనివాస్ చదువుకుంది ఆరో తరగతి వరకే అయినా.. చిన్ననాటి నుంచే గ్రామంలో స్వచ్ఛందంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాడు. రక్తదాన శిబిరాలు ఎక్కడ పెట్టినా వెళ్లి తాను రక్తదానం చేయడమే కాకుండా తన స్నేహితులతో కూడా రక్తదానం చేయిస్తున్నాడు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు నిర్వహించే క్రీడా పోటీల్లో బహుమతులు, ఆర్థికసాయం పంపిణీ చేస్తున్నాడు. పలు వీధుల్లో వీధి దీపాలు సైతం వేయించాడు. నడిగూడెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన 80మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, పెన్నులు కూడా పంపిణీ చేశాడు. భవన నిర్మాణ కార్మికుల కుటుంబాల్లో పెద్ద దిక్కు కోల్పోయిన వారికి ఆర్థిక సాయం చేస్తూ, 25 కిలోల బియ్యంతో పాటు నిత్యావసర సరుకులు కూడా పంపిణీ చేస్తున్నాడు. కోదాడ, ముకుందాపురంలో గల పలు అనాథాశ్రమాల్లో అన్నదానం, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారికి రూ.5వేల చొప్పున ఆర్థిక సాయం చేయడమే కాకుండా తన స్నేహితుల ద్వారా విరాళాలు సేకరించి బాధితులకు సాయం చేస్తున్నాడు. ఆపదలో ఉన్న వారు శ్రీనివాస్‌ను సాయం అడిగితే తన దగ్గర ఉన్నంతలో సాయం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నాడు.

జీవితాంతం సేవ చేస్తూనే ఉంటా



గత 10 సంవత్సరాలుగా స్వచ్ఛందంగా పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నాను. తాపీ మేస్త్రీగా పనిచేస్తూ నా సంపాదనలో నిత్యం కొంత నిరుపేదల కోసం ఖర్చు పెడుతున్నాను. పేదలకు సేవ చేయడంలో చాలా సంతృప్తి ఉంది. జీవితాంతం ప్రజలకు సేవ చూస్తూనే ఉంటాను.

– వల్లెపు శ్రీనివాస్, సామాజిక కార్యకర్త, నడిగూడెం

రైతుల ఆందోళనపై ఏడీఏ విచారణ



ఏఓ కార్యాలయంలో విచారణ జరుపుతున్న ఏడీఏ రవినాయక్

మఠంపల్లి : మఠంపల్లిలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం గత నెల 23న మధ్యాహ్నం 12 గంటలు వరకు తెరుచుకోకపోవడంతో రైతులు కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. దీంతో అధికారులు అక్కడకు చేరుకొని తాళం చెవి పోయిందని చెప్పి రైతుల సహకారంతో కార్యాలయ గది తాళాలు పగులగొట్టించి తెరిచారు. మండల వ్యవసాయ అధికారులు కార్యాలయానికి సమయానికి రావడం లేదని, తమ సమస్యలు పట్టించుకోవడం లేదని ఆ సమయంలో పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీంతో శుక్రవారం హుజూర్‌నగర్ ఏడీఏ రవినాయక్ మఠంపల్లి వ్యవసాయ కార్యాలయంలో విచారణ జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శనివారం కూడా పూర్తిస్థాయిలో విచారణ జరిపి వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ శ్రీనివాస్, ఏఈఓలు శ్రావ్యాంజలి, త్రివేణి, రైతులు ఉన్నారు.

ఓటరు జాబితాపై విచారణ పారదర్శకంగా చేయాలి

- ఆర్డీఓ సూర్యనారాయణ



బీఎల్‌ఓల శిక్షణలో మాట్లాడుతున్న ఆర్డీఓ సూర్యనారాయణ

నడిగూడెం : ఓటరు జాబితాపై విచారణ పారదర్శకంగా చేపట్టాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ కోరారు. శుక్రవారం నడిగూడెం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఓటరు జాబితా సవరణపై బీఎల్‌ఓలకు నిర్వహించిన శిక్షణలో ఆయన మాట్లాడారు. చనిపోయిన ఓటర్ల పేర్లను జాబితాలో తొలగించాలన్నారు. వార్డులలో ఓటర్ల నుంచి దరఖాస్తులను స్వీకరించి మార్పులు, చేర్పులు చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ సరిత, రెవెన్యూ సిబ్బంది, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

తక్కువ ఖర్చుతో అధిక దిగుబడి సాధ్యం



వరి విత్తనాలు విత్తే పద్ధతిపై అవగాహన కల్పిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు

నేరేడుచర్ల: పొడి దుక్కిలో వరి విత్తనాలు విత్తితే తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని గడ్డిపల్లి కేవీకే శాస్త్రవేత్త ఎ. కిరణ్ అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని పత్తేపురంలో రామినేని సోమయ్య వ్యవసాయ క్షేత్రంలో ఐసీఏఆర్, భారతీయ వరి పరిశోధన సంస్థ హైదరాబాద్(రాజేంద్రనగర్) ఆధ్వర్యంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సమాకారంతో వరిలో నేరుగా విత్తే పద్ధతిపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వరి సాగులో ఇప్పుడు బురద నేరుగా విత్తనాలు విత్తే పద్ధతి, డ్రమ్ సీడర్ పద్ధతి అమలవుతున్నాయని అన్నారు. వర్షాభావ పరిస్థితుల్లో మిషన్ ద్వారా నేరుగా విత్తనాలు నాటే విధానంతో రైతులకు ఎకరాకు రూ.6వేల నుంచి రూ.8వేల వరకు ఆదా అవుతుందన్నారు. ఈ సందర్భంగా చీడపీడల సమస్య, నీటి యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త డి. ఆదర్శ్, రైతులు సోమయ్య, జానయ్య, రమేష్ తదితరులున్నారు.

మాజీ సీఎం రోశయ్యకు ఘన నివాళి



నేరేడుచర్లలో రోశయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నేరేడుచర్ల : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొణతం చిన వెంకట్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నూకల సందీప్‌రెడ్డి, బచ్చలకూరి ప్రకాశ్, రమణారెడ్డి, సురేష్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, సైదిరెడ్డి, శ్రీను, వీరయ్య, రణపంగ నాగయ్య, వెంకటేశ్వర్లు, మనోజ్, రాంరెడ్డి, కోటేశ్వర్‌రావు, వెంకటసైదులు, రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, గోపి, మధుకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, వీరబాబు, సైదులు తదితరులున్నారు.

ముగిసిన వారాహిదేవి నవరాత్రోత్సవాలు



విజయదుర్గ ఆలయం ఆవరణలో చండీయాగం నిర్వహిస్తున్న భక్తులు

నేరేడుచర్ల : పట్టణంలోని విజయదుర్గ ఆలయంలో వారాహిదేవి నవరాత్రోత్సవాలు శుక్రవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయ ఆవరణలోని ప్రత్యేక మండపంలో వారాహి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ ప్రధాన అర్చకుడు మొలుగు శ్రీనివాసాచార్యులు, వేదపండితుల వేద మంత్రోత్సవాల మధ్య చండీయాగం జరిపారు. ఆలయంలోని శ్రీవిజయదుర్గ అమ్మవారిని పూలమాలలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొణతం ఆదిరెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేండ్ల శ్రీధర్, మాజీ సర్పంచ్ కొణతం సత్యనారాయణరెడ్డి, కొణతం సీతారాంరెడ్డి, మెట్టు వేణుగోపాల్‌రెడ్డి, బాల వెంకటేశ్వర్లు, కృపాకర్, కందిబండ శ్రీనివాస్‌రావు, ఏమిరెడ్డి శంకర్‌రెడ్డి, ముజ్జా కిశోర్, లక్ష్మణాచారి, అనంతరెడ్డి, రాము తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు 'ఆశాజ్యోతి' చేయూత



విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్ పంపిణీ చేస్తున్న ఎంఈఓ, ఆశాజ్యోతి ఫౌండేషన్ సభ్యులు

మునగాల : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన ఆశాజ్యోతి ఫౌండేషన్ చేయూతనందించింది. ఎన్ఆర్ఐ వెలిగేటి కరుణాకర్ ఆర్థిక సహకారంతో పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోట్ బుక్స్‌ను శుక్రవారం మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ఫౌండేషన్ సభ్యులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు గోవర్ధన్, గోళ్లమూడి రమేష్‌కుమార్, ఉపాధ్యాయుడు ఎర్ర అంజన్‌రెడ్డి, టీచర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

యువత లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలి



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న ఏఎస్ఐ శ్రీనివాస్

హుజూర్‌నగర్ : విద్యార్థులు, యువత సెల్ ఫోన్‌కు ముఖ్యంగా లోన్‌యాప్‌లకు దూరంగా ఉంటూ చదువుపై దృష్టి సారించాలని ఏఎస్ఐ శ్రీనివాస్ సూచించారు. శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో షీ టీమ్స్, డ్రగ్స్, సైబర్ నేరాలపై పోలీస్ కళా బృందంతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని దుర్వినియోగం చేసుకోవద్దని సూచించారు. సైబర్ మోసాలకు గురికావద్దని అన్నారు. ఆకతాయిలు ఆడపిల్లలను, మహిళలను వేధింపులకు గురి చేస్తే జిల్లా షీటీం ఫోన్ నంబర్ 8712686056కు సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతారని తెలిపారు. అనంతరం పోలీసు కళా బృందం సభ్యులు సాంస్కృతిక, ఆటపాటలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జయప్రద, హెచ్‌సీ శ్రీనివాస రెడ్డి, కానిస్టేబుళ్లు సత్యనారాయణ, నితిన్ వర్మ, కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, సభ్యులు గోపయ్య, నాగార్జున, చారి, కృష్ణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు

చిలుకూరు : హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన కాంగ్రెస్ సభను అడ్డుకోకుండా మండలంలోని బీఆర్‌ఎస్ నాయకులను చిలుకూరు పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌లో ఉంచారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. బీఆర్‌ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధించాలి



కోదాడరూరల్ : దొడ్డి కొమురయ్య చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు



హుజూర్‌నగర్‌లో నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు

హుజూర్‌నగర్ : తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య ఆశయాలు సాధించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు పల్లె వెంకట్‌రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలోని సీపీఎం కార్యాలయంలో సీపీఎం పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో కొమురయ్య వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో నాయకులు పి.హుస్సేన్, శ్రీను, వీరయ్య, వీరమల్లు, వెంకటనారాయణ, వీరబాబు, వెంకటి, తిరపయ్య, అనిల్, అబ్రహం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యను స్ఫూర్తిగా తీసుకోవాలి

కోదాడరూరల్ : నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రైతులను ఏకం చేసిన పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు. దొడ్డి కొమురయ్య 79వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలో రైతు సంఘం ఆధ్వర్యంలో కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో షేక్.సైదా, ముత్యాలు, శ్రీనివాస్, నాగేశ్వరరావు, లింగయ్య తదితరులు ఉన్నారు.

వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా కొమురయ్య పోరాటం

గరిడేపల్లి : వెట్టిచాకిరికి వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ అన్నారు. కొమురయ్య వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. తండా జానకమ్మ, మౌనిక, సుమలత, ఎల్లమ్మ, ఆదిలక్ష్మి, ఎల్.సందీప్, పందిరి వీరారెడ్డి, రామస్వామి, బి.సైదులు, ఎస్‌కె రజియా, సైదమ్మ, ఎల్లమ్మ పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యకు నివాళి

నేరేడుచర్ల : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం నేరేడుచర్లలో బీసీ హక్కుల సాధన సమితి, సీపీఐ ఎంఎల్ (మాస్‌లైన్) ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమాల్లో సంఘాల నాయకులు ధనుంజయ నాయుడు, వాస పల్లయ్య, సయ్యద్ హుస్సేన్, కరుణాకర్, సత్తెమ్మ, ఇంజమూరి మల్లయ్య, చిలకరాజు శ్రీను, వెంకట్, భరత్, వెంకన్న, చందమళ్ల నవీన్, శేఖర్, సందీప్, సాహెబ్, ఉపేందర్, బైరం ఆనంద్, దేవయ్య, వెంకటేశ్వర్లు, కృష్ణమ్మ, మరియమ్మ, దుర్గమ్మ, వెంకటరామిరెడ్డి తదితరులు ఉన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు: తెలంగాణ రైతాంగ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని శుక్రవారం చిలుకూరు మండల కేంద్రంలో బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి పిల్లుట్ల కనకయ్య, ఉపాధ్యక్షుడు సిరాపురపు శ్రీనివాస్‌రావు, బీసీ సంఘం నాయకులు కొండా రాములు, బెల్లకొండ భుజంగరావు, తాడేపల్లి తిరుమలరావు, బెల్లంకొండ మహేష్, నవీన్, శ్రీనివాస్‌రావు, అంజయ్య, బోటు వెంకటి తదితరులు పాల్గొన్నారు.



నేరేడుచర్లలో..



గరిడేపల్లిలో..



చిలుకూరులో..

నోట్ బుక్స్ పంపిణీ



విద్యార్థులకు నోట్ బుక్స్ అందజేస్తున్న ఎంపీడీఓ, పెన్షనర్ల సంఘం నాయకులు

నేరేడుచర్ల : మండలంలోని దాచారం గ్రామంలో గల ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జిలకర రామస్వామి ఆర్థిక సహాయంతో రూ.3500 విలువ గల నోట్ బుక్స్, పెన్సిళ్లను ఎంపీడీఓ సోమ సుందర్‌రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయుడు యడవల్లి సత్యనారాయణరెడ్డి, పెన్షనర్ల సంఘం నాయకులు బండి బుద్దారెడ్డి, ఉప్పల లక్ష్మారెడ్డి, రంగారెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

సమ్మె నోటీస్ అందజేత

నేరేడుచర్ల : ఈనెల 9వ తేదీన నిర్వహించ తలపెట్టిన దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు మద్దతుగా శుక్రవారం నేరేడుచర్ల మండల వనరుల కేంద్రంలో మధ్యాహ్న భోజన కార్మికులు సీఐటీయూ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ అందజేశారు. సీఐటీయూ మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి, సంఘం నాయకురాలు రుద్రమ్మ, చందమళ్ల మంగమ్మ, కృష్ణవేణి, సమ్మక్క తదితరులు ఉన్నారు.

బూరుగడ్డ ఆలయంలో గోపూజ



గోపూజలో పాల్గొన్న ఈఓ, ధర్మకర్తలు, భక్తులు

హుజూర్‌నగర్ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీ ఆదివరాహ లక్ష్మీనరసింహ వేణుగోపాలస్వామి దివ్య క్షేత్రంలో శుక్రవారం భక్తులు గోపూజ నిర్వహించారు. స్వామివారికి పూజలు, అభిషేకం చేశారు. నీరాజన మంత్రపుష్పం అనంతరం తీర్థప్రసాద గోష్ఠి నిర్వహించారు. గోపూజకు ములుగు భాస్కర్ వీణా, గింజల నరేందర్ రెడ్డి వాసంతి, జూలకంటి ఉపేందర్ మమత, సాయి శ్రీనివాస మిల్, కోగంటి రంగ రామానుజన్ నీరజావల్లి, వేదుల రమేష్ సరస్వతి, దుల్లూరు భాస్కర్‌రావు అరుణ సహకరించారు. కార్యక్రమంలో అర్చకులు ఆలయ చైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు అంజయ్య, హరీష్, కవిత, నరసింహారావు, కృష్ణ ప్రసాద్, హనుమంతరావు, అర్చకులు హరీష్ కుమారాచార్యులు, ఈఓ ఎంపీ లక్ష్మణరావు, భక్తులు పాల్గొన్నారు.

ఈత మొక్కలు నాటేందుకు స్థల పరిశీలన



నర్సింహులగూడెంలో గౌడ సొసైటీ సభ్యుల భూములను పరిశీలిస్తున్న అధికారులు

మునగాల : వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మునగాల మండలంలోని నర్సింహుల గూడెం, నేలమర్రి, రేపాల గ్రామాల్లో గౌడ సొసైటీ సభ్యులకు చెందిన భూముల్లో ఈత మొక్కలు నాటేందుకు అనువైన స్థలాలను శుక్రవారం ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కె.రమేష్‌దీనదయాళ్.. ఉపాధి హామీ సిబ్బందితో కలిసి పరిశీలించారు. వన మహోత్సవ కార్యక్రమానికి గౌడ సొసైటీకి చెందిన రైతులు సిద్ధంగా ఉండాలని ఎంపీడీఓ కోరారు. కార్యక్రమాల్లో ఉపాధి హామీ ఏపీఓ శైలజ, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ రామకృష్ణ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు శేఖర్, రాంబాబు, గ్రామపంచాయతీ కార్యదర్శులు బ్రహ్మారెడ్డి, ఉదయ్, సంతోష్, ఫీల్డ్ అసిస్టెంట్లు కళ్యాణి, సావిత్రి, వసంత, గౌడ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

నిరుపేద మహిళలను గుర్తించాలి



అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

నేరేడుచర్ల : నిరుపేద మహిళలను గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ యడవల్లి అశోక్‌రెడ్డి మహిళా సంఘాల సభ్యులకు సూచించారు. వంద రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని 9వ వార్డులో నిర్వహించిన ర్యాలీలో ఆయన మాట్లాడారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. సిబ్బంది ఎప్పటికప్పుడు మురుగు కాలువల్లో పూడిక తీయాలన్నారు. ప్రతిఒక్కరూ తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆస్తి, నీటి పన్నులు చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని కోరారు. దుకాణాదారులు ట్రేడ్ లైసెన్స్ తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

బీసీ సంక్షేమ సంఘం యూత్ అధ్యక్షుల నియామకం



నియామకపత్రం అందజేస్తున్న ధూళిపాల శ్రీనివాసరావు

హుజూర్‌నగర్ : అన్ని మండల కేంద్రాల్లో బీసీ గురుకులాలు ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ధూళిపాల శ్రీనివాసరావు కోరారు. శుక్రవారం పట్టణంలోని బీసీ భవన్‌లో జరిగిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం బీసీ సంక్షేమ సంఘం 7వ వార్డు యూత్ అధ్యక్షుడిగా వేముల నాగేంద్రబాబు, 21వ వార్డు యూత్ అధ్యక్షుడిగా నిమ్మన గోటి శివకుమార్, మండలంలోని బూరుగడ్డ మాచవరం గ్రామ సంఘం యూత్ అధ్యక్షుడిగా తెల్ల మేకల నరేష్ యాదవ్‌లను నియమించి వారికి నియామకపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు గూడెపు దీప, రాయల వెంకటేశ్వర్లు, నరసింహచారి, మధు, అశోక్, గురుస్వామి, కృష్ణ, సైదులు, శ్రీనివాస్, శేఖర్, శ్రీనివాస్, నాగేశ్వరరావు, సత్యనారాయణ, సైదయ్య, నాగరాజు, వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ, నవ్య, లక్ష్మి, లలిత తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

మోతె : ఈ కుబేర్‌లో రెండేళ్లుగా పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి జి.వెంకటయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మోతె మండల కేంద్రంలో జరిగిన టీఎస్ యూటీఎఫ్ కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగస్తులకు పీఆర్‌సీ ప్రకటించాలని కోరారు. పాఠశాలల పర్యవేక్షణ ఉపాధ్యాయులకు కేటాయించకుండా ప్రత్యేక పోస్టులు భర్తీ చేయాలన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి డి.లాలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న మండల విద్యాధికారుల పోస్టులను ప్రభుత్వం వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ఏలే శీనయ్య, ఉపాధ్యక్షుడు కె.సాయిరాం, ప్రధాన కార్యదర్శి డి.నరేందర్, కోశాధికారి డి.శ్రీనివాస్, సీనియర్ నాయకులు పాపిరెడ్డి, నర్సింహారావు, కృష్ణ, చాంప్లా పాల్గొన్నారు.